ఉచితం!!                                                    FREE !!!

# అంతర్య శుద్ధి

పరిసయ్యులు యూదామతములో అగ్రజాతికి చెందినవారు. ఆచారయుక్తమైన కర్మకాండ పాటించుటలో వారికి వారే సాటి. భుజించుటకు ముందుగా తమ చేతులను పరిశుభ్రంగా కడుక్కొనేవారు. అశుభ్రమైన చేతులద్వారా భుజించుట వలన ఆహారం కూడా అశుభ్రం కాగలదని వారి భయం. అయితే వారి అంతరాత్మను పవిత్రంగా వుంచుకొనేందుకు ఏ మాత్రం ప్రయత్నించేవారుకారు. వారి వ్యాపారంలో నీతి, సత్యం ఏమాత్రం పాటించేవారు కారు.

'మతం' అంటే ఏవో కర్మకాండలు, ఆచారాలతో కూడిన పూజలని అనేకులు తలంచుచున్నారు. దినానికి పదిసార్లు స్నానంచేసి ప్రార్థింపవచ్చు, మత గ్రంధాలు పఠింపవచ్చు. ఇన్ని చేసినా నిజమైన దైవ సన్నిధి ఈషణ్మాత్రం మన హృదయంలో వుండకనూ పోవచ్చు. ఎవరు నిజమైన క్రైస్తవులు? వారి ప్రవర్తనలో, స్వభావములో, హృదయంలో క్రీస్తును కలిగియున్నవారే నిజమైన క్రైస్తవులు. "దేవుని రాజ్యము భోజనము, పానము కాదుగాని నీతియును, సమాధానమును, పరిశుద్ధాత్మయందలి ఆనందమునై యున్నది."

దేవుని ప్రేమించటం, దేవుని పోలికగా సృజింపబడిన మానవులకు శక్తికొలది తోడ్పడటం మించిన క్రీస్తుమతం ఏదియులేదు. బాహ్యశుద్ధికోసం ఎన్ని నదుల్లో మునకలువేసినా, కలుషితమైన అంతర్యం కలిగినప్పుడు, ఈ స్నానాలు నిష్ప్రయోజనం. "హృదయ శుద్ధి గలవారు ధన్యులు. వారు దేవుని చూచెదరని" పలికిన క్రీస్తుగురించి తెలుసుకున్నారా?

చదలవాడ చంద్రమతీదేవి

| ఉచితం !! | ఉచితం !!! |
|---|---|
| దైవస్వరూపుడైన ఏసుక్రీస్తు జీవిత చరిత్ర, ఆయన బోధలు తెలిపే అందమైన పుస్తకం ఉచితంగా పొందదలచుకుంటే మీ చిరునామా ఈ రోజే మాకు తెల్పండి. పోస్టు ఖర్చులు మేమే భరించి ఉచితంగా వెంటనే మీకు పుస్తకం పంపుతాము. | ఇదీ అడ్రస్:<br>డా॥ ఎస్. జాన్ డేవిడ్,<br>ఫార్ కార్నర్స్<br>పోస్టుబాక్సు 315, విజయవాడ-2.<br>FAR CORNERS |

Gospel Message Inserted by Far Corners






# ముక్కుపుడక • మెడికో శ్యామ్

ఆరేళ్ళ క్రితం ఆవిణ్ని చూసి వుంటే ఏమనుకునేవాడినోగాని యిప్పుడు మాత్రం ఏ మాత్రం చలించలేదు.

స్థూలంగా చెప్పాలంటే స్థూపంలా వుందామె.

గుండ్రంగా వుండే ఆడవాళ్ళలో అందచందా

లను అంతగా గుర్తించలేను నేను.

వార్డులో నాలుగో నెంబర్ బెడ్ దగ్గరికి వెళ్ళి చూసి వస్తూంటే ఆమె కనబడింది పద్దెనిమిదో నంబరో బెడ్ పక్కన.

చటుక్కున నా కళ్ళ నాకర్షించింది ఆమె ముక్కునున్న ముక్కుపుడక.

తెల్లని సన్నని ఆ ముక్కుపుడక!

మెరుపులా మెరిసిన ఆ ముక్కుపుడక వలన ఆమె ప్రెజెన్స్‌ని గుర్తించాను నేను.

విసురుగా వార్డులోంచి నడిచి వచ్చేసాను.

కుర్చీలో కూర్చుని ఆలోచిస్తున్నాను.

మనుషులెందుకు విచిత్రంగా వుంటారు? అని.

ఈ గుండ్రటి మనిషి, ఈ స్థూపాకారపు తెరవ. ఏమిటి ఈవిడలోని చొరవ.

చొచ్చుకొని పోగలదు.

చీల్చుకొని పోగలదు.

బొమ్మల మీద సరిగా వేయని రంగులా నాగరికత చీర తొడగిన అనాగరిక వనితలా అనిపిస్తుంది తనకి.

ఔను.

ఎందుకో ఆమెకంత అతిశయం?

వార్డులోకి వచ్చే చాలామంది పేషెంట్ల మగ అటెండెంట్‌లని ఆకర్షిస్తోంది ఆమె.

నన్ను ఆకర్షించలేదు.

అంటే ఆకర్షించేశక్తి ఆమెకి లేదు.

ఆడదానికి అణుకువే అందం అంటే కాదనే వాణ్ని నేను.

బిర్రబిగిసి విర్రవీగే వనితల్లో అందచందాన్ని నేను చాలాసార్లు గుర్తించాను.

ఆవేశంలో ఎగబీల్చే ముక్కు....ఎర్రని కోపంలో ఎంత ఆకర్షణ....

అందరూ బ్రతిరుగుడు అనేది ఆత్మగౌరవం అనేవాణ్ని నేను.

అణుకువలేని ఆడది అత్యంత చిరాకు కలిగిస్తుంది అని మొదటిసారి గుర్తించాను.

అకస్మాత్తుగా ఏ ఆకర్షణా లేనివారిలో అతిశయం వారి ఆకర్షణ అనిపించింది.

మనుష్యులు చాలా విచిత్రమైన వాళ్ళు.

తమని కని పెంచి పెద్దచేసిన వారికంటే వున్నతంగా ఎదిగేవారుంటారు.

ఉన్నతంగా ఫీలయ్యేవారుంటారు.

ఉన్నత శిఖరాలను అందుకున్నవారు సరే.

ఉన్నతంగా తమని తాము భావించేవారు....వారు....

ఈ అమ్మాయి అనాలో ఆవిడ అనాలో తెలీడంలేదు....

ఈవిడ సంభాషణలో తల్లితో....తండ్రితో పక్కనున్నవారితో కూడా .... ఏదో వెగటు తొంగిచూస్తుంది.

ప్రతీ ఆడదాన్నీ, కాస్త కన్నూ, ముక్కూ తీరూ....అన్నీ బాగున్న ఆడదాన్నెవరినైనా, తండ్రి కాస్త ఖర్చుపెడితే ఎవడైనా చేసుకుంటాడు.

ఆ చేసుకున్నవాడు కాస్త గొప్పవాడో, మంచిస్థాయిలో వున్నవాడైతే, ఈ ఆడది తను మొన్నటి దాకా తిరిగిన ఇల్లూ, మెలిగిన తీరూ మర్చిపోయి తను ఆకాశంలోంచి వూడిపడినట్టు భావించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. కాదు అసహ్యం కలిగిస్తుంది.

లేత ఆకుపచ్చ రంగు చెట్ల చిగుర్లూ, నల్లటి కారుమేఘాలు, నీలంగా వెలిగే సాయంత్రాలూ మెత్తగా జీరాడే కుచ్చిళ్ళ లాంటి సాయంత్రం వీచే సన్నటిగాలీ....ఇవన్నీ సుకుమార సుందర సున్నితాంగుల కనురెప్పల నీడలలో కనిపించే కలిగించే ఆహ్లాదం....

....అతిశయంతో, అహంభావంతో, అర్థం లేని అర్థంగాని అహంకారంతో మెలిగే ఆడది తెరిచే నోట్లోంచి వచ్చే వాక్ప్రవాహంలో కొట్టుకుపోయి బతుకుమీద వెగటు కల్గిస్తుంది.

ఆశ్చర్యం వెయ్యవచ్చు.

ఒక వార్డులో పేషెంటుని చూడ్డానికి వచ్చే ఆడదాన్ని చూసి ఇంతగా అసహ్యించుకోవడం అవసరమా? అని.

కాదు. అవసరం కాదు.

అసలు ఈ ప్రపంచంలో అసహ్యించుకోవలసింది ఒక్క విషయాన్నే.


అది అసహ్యాన్ని.

ద్వేషించవలసింది ఒక్కదాన్నే.

అది ద్వేషాన్ని.








మరి?

సృష్టిలో సమస్త స్త్రీ జాతిలోని హేయ గుణాలన్నీ మేటవేసినట్టు నడుస్తుంది ఆ స్త్రీ మరి.

రోడ్డు మీద ఎందరు ఆడవాళ్ళని చూడటం లేదు. ఎందరు మూర్ఖురాళ్ళని, ఎందరు అజ్ఞాన స్వరూపాల్ని, ఎందరు రంపాలతలను (శంపాలత కాదు) చూడటంలేదు?

ఎందరు ఆడవాళ్ళు కొత్తకొత్త మూఢ టెక్నిక్‌లతో మగవాళ్ళతో పోటీ చెయ్యడం లేదు?

మరి వారందరి గురించీ ఆలోచిస్తున్నావా?

లేదు.

మరి ఈవిడ గురించి ఏల?

అనంతమైన సమయంలో రేఖామాత్రంగా మెరిసిపోయే మెరుపులాగా కన్పించిపోతారు కొందరు మనుష్యులు బిందుపరిమాణ సమయంలో.

అనేక బిందువులు కలిసి ఒక రేఖ ఏర్పడినట్లు, అనేక మారులు కనిపించి, పరిమిత పరిమాణాన్ని సాధిస్తుంది కొందరి పరిచయం.

అలా ఏర్పడిన పరిచయం వలన ఆ మనుషులపై మనకో అభిప్రాయం ఏర్పడుతుంది.

ఆ అభిప్రాయం చాలా సమయాల్లో సరియైనదే అవుతుంది మన ఆలోచనా ధోరణి సరిగావుంటే—

కె కె కె

వార్డులో పేషెంట్ల అందరి ప్రోగ్రెస్‌లూ నోట్ చేస్తున్నాను పల్సూ, బీపీ తీసి చూసి రాస్తూ.

18వ నెంబర్ బెడ్ దగ్గరికి వచ్చాను.

మామూలుగా పేషెంట్ చెయ్యికి బీపీ కఫ్ కట్టాను. బీపీ తియ్యబోయి యథాలాపంగా పక్కకి చూశాను.

స్టూలుమీద కూర్చున్నామె నిలబడింది.

"ఫరవాలేదు కూర్చోండి" అన్నాను.

"ఎంతైనా డాక్టరుగదా" అంది అదోలా నవ్వుతూ.

బీపీ ఏపరేటస్‌లో పాదరస మట్టం ఒక్కసారి కిందపడింది!

మళ్ళీ గాలికొట్టి బీపీ తీసి చూసి రాసి వచ్చేశాను.

కొందరు మనుషులకి మాట్లాడ్డం చేతకాదు

అనుకున్నాను.

ఓ రోజు ఇంజక్షన్లు యిస్తూవుంటే వచ్చింది దగ్గరికి—

"నాకు పెన్సిలిన్ కావాలి" అంది.

"ఎందుకు?" అన్నాను.

"నాకు గోరుచుట్టు అయింది. వేలు బాగా నొప్పెడుతోంది. ఇన్జెక్షను గదా" అంది బొటకన వేలు చూపిస్తూ.

గోరువైపు చూశాను.

అక్కడ నాకేం కనిపించలేదు.

"ఊరికే అలా మందులు వాడకూడదు" అన్నాను.

"ఊరికే అంటారేంటి? నాకు గోరునొప్పి పెడుతుంటే" అంది.

"పెన్సిలిన్ కొందరికి పడదు. ఎందుకు వూరికే రిస్కు" అన్నాను యేమనాలో తెలీక.

"డాక్టరుగారి మిసెస్నైన నాకు తెలీదా?" అంది హఠాత్తుగా.

నాకు నవ్వాలో ఏడ్వాలో తెలీలేదు.

ఇంకా, డాక్టరుగారి భార్యగారు ఆవిడకి తెలిసిన వైద్యమంతా చెపుతోంది.

నేను వచ్చేశాను.

మనుషులు ఎందుకు వాళ్ళ తెలివితేటలు చూపాలని ప్రయత్నిస్తారు?

బ్రిలియన్సీ మస్ట్ బీ ఎపారెంట్. బట్ నాట్ టు బీ ఎక్జిబిటెడ్.

బ్రిలియన్సీ క్షణికం ఏ మహానుభావుడిలోనైనా. ఎందుకు బ్రిలియంట్గా కనిపించడానికి మనుషులు బాధపడతారో అర్థంగాదు.

వాళ్ళ ఆయన డాక్టరైతే ఈవిడకేం తెలిసిపోతుంది ప్రతీవిషయం?

ఎన్నో ఏళ్ళు శ్రమించి చదివిన వారికే ఏమీ తెలీదు అన్పిస్తోంది గదా ఏమిటో—

ఓ గంట పోయాక మళ్ళీ వచ్చింది,

"అయితే, డాక్టర్! ఇంజక్షన్ యివ్వరా?" అంటూ.

సరే పోనీ ఇద్దాంగదా అని కాగితం తీసి పెన్సిలిన్ రాసిచ్చి కొనుక్కు రమ్మన్నాను.

ఆవిడ కాగితంవై పోసారి చూసి....

* * *

రాత్రి సభ. నక్షత్రాలు సభికలు.

చందమామ అధ్యక్షుడు.

నిశ్శబ్దంగా జరుగుతోంది సభ.

దూరంగా సముద్రంమీంచి వస్తున్న గాలి విచిత్ర ధ్వనులను చేస్తోంది రాత్రి సభకి నేపథ్య సంగీతంలా.

నా పక్కనే కూర్చుంది గీత.

కాదు. గీత పక్కనే కూర్చున్నాను నేను.

ఆ మసక వెలుతుర్లో ఆమె ఎర్రని పెదవులు ఎర్రగా మెరవడం లేదు. కాని వాటి మెత్తదనం నా కళ్ళ జ్ఞాపకాల్లో మెత్తగా గుచ్చుకుంటోంది. ఎరుపు ఎర్రగా వెలుగుతోంది.

కోమలంగా వంగి వుంది ఆమె మృదువైన ముక్కు. ముక్కు చివర్న మెరుస్తోంది సన్నని ముక్కుపుడక.

ఆ ముక్కుపుడక పొడి తెల్లగా వుంది.

ముక్కుపుడకకి పెట్టుకునే పొడులన్నిటిలోకీ అత్యంత అందంగా కనిపించేది తెల్ల పొడి.

అస్సలు బాగులేనట్టు కన్పించేది ముత్యం ముక్కుపుడక.

గీసిన గీతల్లాటి, వంగిన విల్లులాటి కనుబొమ్మలలాగే ముక్కుపుడకలో కూడా లాగేసే ఆకర్షణ వుంది.

"ఏంటి అలా చూస్తున్నావ్?" అంది గీత.

"నిన్ను" అన్నాను.

"ఊఁ—" అంది.

"నా కవితల కంటే కూడా చాలా అందంగా వున్నావు."

గీత పడి పడి నవ్వింది.

"ఏం? ఎందుకంత నవ్వు?" అన్నాను.

ఆమె మాట్లాడలేదు.

మళ్ళీ అదే ప్రశ్న వేశాను.

"నీ కవితలకన్నా ఎవరైనా బాగుంటారేమో" అంది.

మగవాడి తెలివితేటలు ఆడదాని ముందు ఎందుకు తెల్లవారతాయో అర్థంకాదు.

నేను రెండు నిమిషాలు మాట్లాడలేదు.

దూరంగా సముద్రం మీద పడుతున్న వెన్నెల మీగడ తరకలా వుంది.





నా మనస్సులో 'మౌనం' జలతరంగిణిలా మోగుతోంది మాట్లాడమా మానడమా? అని.

జీవితంలో గొప్ప కవిత్వం వుంది. ఊహల్లో గొప్ప సంగీత ఝరి వుంది. అవి మాటల్లోకి ప్రవహించకపోవడం నిజానికి విషాదం.

కవిత్వాన్ని....చదివి....విని ....ఆనందించే మనుషులు నిత్యజీవితంలో యెందుకు ఒప్పలేరో!

నీ మృదువైన కుర్తులు నిజానికి నా మనసు మోయలేని బరువులు, అనుకుంటూ లేచాను, 'ఇక వెళదా'మంటూ.

* * *

ఆవిడ కాగితం వైపొకసారి చూసి....

"కొనమంటారా?" అంది.

"ఔను. కొనుక్కు తెచ్చుకుంటే ఇంజక్షన్ ఇస్తాను" అన్నాను.

"మీరు యివ్వలేరా?" అంది.

"ఎలా?"

"వార్డులో వుండవా హాస్పటల్వి?"

"అలా ఇవ్వకూడదు. వార్డులో మందులూ, హాస్పిటల్ మందులూ ఇన్ పేషెంట్సుకి. ఇక్కడ వున్నవాళ్ళకి, మీలాంటి పైవాళ్ళకి అవి ఇవ్వకూడదు" అన్నాను వీలయినంత మేరకి విసుగుని అదిమి.

"ఉహూఁ" అని వెళ్ళిపోయింది.

నిజం చెపుతున్నాను. ఇది జరిగి వారమైనా ఆమె ఇంజక్షన్ తీసుకోలేదు.

ఆమెకి అది అవసరం కాలేదు.

కాలికి లేక వేలికి ఇన్ఫెక్షన్ పెరిగిపోలేదు.

ఎవరితోనో అంటోంది, "డాక్టరుగారి మిసెస్ అన్న గౌరవమయినా లేకుండా...." అంటూ.

ఆపైన నేను రాయలేను.

ఊరకేవస్తే ఆరగిద్దామనుకునే వాళ్ళని నేను సహించలేను. భరించలేను.

నిజానికి ఆమె గురించి నేను ఆలోచించే వాణ్ని కాదు. కాని ఆమె పెట్టుకున్న ఆ ముక్కుపుడక నన్ను సన్నగ పొడుస్తోంది మరి.

సన్నని ముక్కుపుడక సున్నితమైన ఊహలాంటిది.

కాని కొందరు మనుషులు కొలిమిలాటి వాళ్ళు. కొరకంచులాటివాళ్ళు. ఆ వేడికి ముక్కుపుడక కరిగిపోతుంది. ఊహ మాడిపోతుంది.

గాలి వీస్తే కందిపోయేలా కనిపించే సున్నితులు ధరించాలిగాని ముక్కుపుడక, గాలి విడిస్తే 'కలుషిత' వాతావరణం కలిగించే విషకన్యలు ధరించరాదు.

బెడ్ నెంబర్ 18 పేషెంటుకి రక్తంతీసి పరీక్షకి పంపవల్సి వచ్చింది.

నీడిలూ, సిరెంజ్ తీసుకుని దగ్గరికి వెళ్లాను, ఓ చిన్న సీసాలో ఆక్జలేటుక్రిస్టల్సు వేసి.

కొంతమందిని ఎంత పరికించి, పరిశీలించినా కదిలించి కరిగించినా వాళ్ళలో వీసమయినా జాలి కనబడదు.

అలాగే కొంతమంది ఆడవాళ్ళకి ఎంత బిగించి ప్రయత్నించినా వెయిన్లు కనబడవు.

బెడ్ నంబర్ 18 పేషెంటు కూతురినోట్లో మంచి మాటల్లా ఆమె తల్లి చేతిలో వెయిన్లు వెతికినా కనబడలేదు.

నా బాధల్లో నేను చెమటలు కక్కుతుంటే పక్కన నిలబడి ఆమె కూతురు అంటోంది.

"చాలామంది పెద్దపెద్ద డాక్టర్లు చూసారండీ లాభం లేదు" అని.

నేను వెళ్ళి బి. పి. ఏపరేటస్ తెచ్చి కఫ్ కట్టి గాలికొట్టి ఓ చిన్న నరం పొంగించి.... సూదితో రెండు మూడుసార్లు పొడిచి....

"మరీ అలా పొడిచేకండీ....కనబడుతోంది కదా" అంటోంది.

మరీ అంత చిన్న వెయిన్లోంచి బ్లడ్ తీయడం కష్టం. నా పాట్లు నావి. అనవసరమైన విషయాల్లో ఆవిడెందుకు పెట్టడం వేలు?

రెండు మూడుసార్లు పొడిచి.... చివరికి రక్తం లాగాను.

"హమ్మయ్య" అనుకున్నాను మనసులో.

"హమ్మయ్య" అంది ఆమె ప్రశాంతంగా.

నాకు బర్నింగ్ సెన్సేషన్ రావడం సహజం.

అదే జరిగింది.

క క క

చీకటి పడని సాయం వేళ.

చిరుగాలికి ఆకుపచ్చని ఆకుల మధ్య వూగుతున్న తీగలావుంది ఆ చీరెలో గీత.

ఆకుపచ్చని అమాయకత్వం ఆకాశాన్ని కప్పినట్టుగా ప్రశాంతంగా చల్లగా వుంది ఆ సాయం సమయం నా కంటికి.

ఉత్సాహంగా జరిగింది అప్పటికి ఆమెతో ఓ అరగంట.

అరగంట వుత్సాహంవలననే నేను మగవాడికి సహజమైన ఆటోమేటిజంలో పడ్డాను బహుశా.

అంటే ఏం మాట్లాడుతున్నానో తెలీని స్థితి.

"నీ కీ ప్రపంచంలో అన్నింటికంటే ఇష్టమైనది ఏది?" అన్నాను.

"నీకేది అత్యంతప్రియం? అంటే ఏం చెబుతాను? ఇష్టం రెకెటివ్ ఫినామెనన్. ఒక దానికంటే ఒకటి ఇష్టమైనవి వుంటూనే వుంటాయి. నా ఇష్టాలు మారిపోతూంటాయి" అంది.

స్త్రీ సహజమైన ప్రాక్టికల్ ఔట్ లుక్‌తో అందో లేక కొటేషనో, డైలాగో చెబుదామనే వుత్సాహంలో అందో తెలీదు.

తెలుసుకునే స్థితిలో లేను నేను.

అవును. నా వుద్దేశం తనకిష్టమైనవి తెలుసుకుందామని గాదు. నాకిష్టమైనవి చెబుదామని.

కాని ఆమె అవేం అడగడం లేదు.

ఆప్యాయంగా నిమిరే చెయ్యిలా అపుడూ అపుడూ వీస్తోంది గాలి.

మధ్యకాలంలో వూగుతోంది నా మది.

ఓ గాలివాటుతో చెప్పేశాను.

"నాకీ ప్రపంచంలో అన్నింటికంటే అత్యంత ప్రియమైనది అందమైన నీ ముక్కుపుడక."

ఈసారి గీత నవ్వలేదు.

ఓ నిముషం మాట్లాడలేదు.

తర్వాత సన్నగా నవ్వుతూ అడిగింది: "అందమైనది ముక్కా? ముక్కు పుడకా? అని?"

నాకు మాటలు రాలేదు.

ఏమిటీ మనుషుల బలహీనత? అవసరమైనపుడే మాటలు రావు.

మనసులోని మాటలు బయటికి రానపుడే కళ్ళు వర్షిస్తాయేమో.

నా కళ్ళల్లో బయటికి రాని కన్నీళ్ళు.

ఆనందబాష్పాలా? దుఃఖాశ్రుబిందువులా?

క క ♦

ఆకాశం నల్లబడుతూంది.

తెల్లబడుతుంది.

రంగు రంగులు మెరుస్తాయి.

వెన్నెల కురుస్తుంది. వాన కురుస్తుంది.

వేకువ వస్తుంది. చలి వేస్తుంది.

రోడ్డు మారుతాయి. మనుష్యులు మారుతారు. రోడ్డు చీలుతాయి. మనుష్యులు విడిపోతారు. గోడలకి వేసిన ఘాటైన సున్నం.... వెల్ల.... వెలుస్తుంది.

సున్నితమైన మనసు పొరల్లోపల దాచిన జ్ఞాపకాల వర్ణచిత్రం వెలిసిపోదు. చిరిగిపోదు. తొలగిపోదు.

ఆ వర్ణచిత్రంలో.... అస్పష్టంగా వున్న ఓ ముఖం. దాని ముందు అందంగా వున్న ఓ ముక్కు.

దాని చివర అత్యంత అందంగా మెరుస్తున్న ముక్కుపుడక. ఆ ముక్కు పుడక నా ముక్కుపుడక.

* * *

జీవితంలో మలుపులు మరీ స్పష్టంగా కనిపించవు పరికించి చూస్తేగాని, గతాలని నెమరు వేస్తేగాని.

ముఖ్యంగా వృత్తే జీవితమైపోయిన వాళ్ళకి మార్పులు అంత స్పష్టంగా వుండవు.

వాళ్ళకి ఇష్టా ఇష్టాలనిబట్టి పనులుచేయడం కుదరదు.

వ్యక్తిగత, మానసిక అయిష్టతలనిబట్టిగాక, వర్తమాన పరిస్థితినిబట్టి నడవాలి.

అందుకే బెడ్ నంబర్ 18 పేషెంటు ఎటెండెంట్ అన్నా, తద్వారా బెడ్ నంబర్ 18 పేషెంటన్నా ,చిరాకుపడే నేను, వాళ్ళని చాలా జాగ్రత్తగా చూడవలిసి వచ్చింది.

ఓ రోజు రాత్రంతా నిద్ర లేకుండా గడపవలసి వచ్చింది.

కష్టాలు గడవడానికే!

కన్నీళ్ళు తుడవడానికే!'

భీకర చీకటి రాత్రుల్లో కూడా దూరంగా వినదలిస్తే ప్రభాతగీతం వినిపిస్తూంది.

ప్రపంచంలో అనేక నిజాల జాడలు ఎంత నిజం అనిపిస్తాయి ఒకో సమయంలో.

అవే మరో సమయంలో నీలి నీడలనిపిస్తాయి.

ఎంతో ఎండకాసి వెలిసిన సాయంత్రం ఒక్కసారి చల్లగాలి రివ్వున వీస్తే ప్రాణం లేచి వచ్చి గాల్లో తేలొచ్చు.

అదే చలిగాలి వెన్నులోంచి చలి పుట్టించి భయం కలిగించవచ్చు.

ఏమయితేనేం అప్పుడప్పుడూ మన మనుకున్నట్టు విజయం మనని వరిస్తుంది.

అలాగే జరిగింది.

18 వ నంబర్ పేషెంటు గండం గడిచి ఒడ్డున పడింది.

దూరంగా కొబ్బరిచెట్ల వెనక నీలంగా ఎండలో మెరుస్తున్న సముద్రంలా ప్రశాంతంగా వుంది వాతావరణం.

బెడ్ నంబర్ పేషెంటూ, ఆమె ఎటెండెంటూ నాపట్ల చాలా కృతజ్ఞతని కనబర్చేరు.

ప్రపంచంలో అందమయిన దృశ్యాల్లో కృతజ్ఞతాభరితమైన చూపు ఒకటి.

ఆ చూపును చూపుగానే చూడాలి.

ఆ మనిషికి అటూ యిటూ చూసి ఆ స్వచ్ఛతని శంకించకూడదు.

మనం సాధారణంగా క్షణమైనా మైమరుస్తాము ఆ చూపుకి. కాని కొందరు మనుషులు ఆ మైమరుపులోని ఆనందాన్ని కూడా మిగలనివ్వరు.

బెడ్ నంబర్ 18 పేషెంటు కూతురు నా దగ్గరికి వచ్చి, "డాక్టర్, మా అమ్మని ఎంతో శ్రద్ధతో ట్రీట్ చేశారు. మీ ఋణం తీర్చుకోలేము. కాని ఏదైనా...." అని ఆగింది.

"అది నా డ్యూటీ" అని ముక్తసరిగా అని, ఏ పనీ లేకపోయినా ఏదో పని వున్నట్లు మొహం పెట్టేను.

"మా సంతృప్తి కోసం" అంది.

కొందరు మనుషులు ప్రతీ మనిషినీ తక్కువగా అంచనా వేస్తారు. కారణం—అని లోలోపలే చిరాకు పడుతున్నాను.

"పోనీ మా జ్ఞాపక చిహ్నంగా ఏదో ఒకటి...." అంటోంది.

"నీ జ్ఞాపకం కూడానా!తల్లీ" అనుకున్నాను.

మరీ మరీ నొక్కి చెప్పడంవలన, ఓ క్షణం మనసులో ఆలోచించి పెదాలపై చిరునవ్వుతో పలికాను.

"నిజంగా నా కోరిక తీరుస్తారా?"

"ఊ తప్పకుండా" అంది.

"నిజంగా!" రెట్టించాను.

"తప్పకుండా."

"సీరియస్‌గానే అడుగుతున్నాను"అన్నాను.

"నేనూ సీరియస్‌గానే చెబుతున్నాను" అంది.

"అయితే మీరు ఆ ముక్కుపుడక తీసేస్తారా? దయచేసి పెట్టుకోవడం మానేస్తారా?" అన్నాను గంభీరంగా.

ఆమె నిర్ఘాంతరే అయింది! ▣